**కథ**

# బడ్జెట్ జీవితం

◆ చింతా రాంబాబు ◆

## వాసవి మీద తనకు చాలా కోపంగా వుంది.

ఆ కోపం ఎలాంటిదంటే ఇప్పుడు ఇంటి కెళితే ఆమె మొహం చూడాలి కాబట్టి. ఇంటి కెళ్ళకుండా ఓ వారం రోజులపాటు ఆమెకు దూరంగా పారిపోవాలన్నంత కసిగా ఉంది.

సందులోపడి నడుస్తున్నాడే కాని రోడ్డు మీద దృశ్యాలు కానీ శబ్దాలుకాని తన మనసుని తాకడం లేదు.

ఎంత కట్టుకొన్న భార్య అయితేమాత్రం అంతమాట అంటుందా! తను సంపాదించి తెస్తే వండిపడేసే ఆమెకు అంతపొగరా అని!

కాకపోతే తన చిన్ననాటి నేస్తాన్ని పట్టుకొని "ఇకముందు ఆదివారాలు మీరు మా ఇంటికి రావద్దు. వచ్చినా మా ఆయన్ని సినిమాలకీ, షికార్లకీ వెంటేసుకు తిరగొద్ద"ని చెప్తుందా!

ఆ మాట తనతో చెప్పటానికి వాడెంత బాధపడ్డాడో వినడానికి అంతుకు వెయ్యిరెట్లు బాధపడ్డాడు తను.

రేపటినుంచీ వాడిమొహం ఎలా చూడాలి?

పోనీ చూడకుండా మొహం చాటేసే స్నేహం కూడా కాదు తమది.

తను రెండురోజుల వాణ్ణి కలవలేకపోతే మూడోరోజు వాడే వెతుక్కుంటూ తన ఇంటికొచ్చేస్తాడు.

"ఛీ ఛీ! వాసవిది ఎంత తొందరపాటు చర్య!"

ఈసారి ఆమెమీద అసహ్యం కూడా కలిగింది.

టైము చూస్తే అయిదున్నర అయింది.

ఇంకో పది నిమిషాల్లో టీవీలో తెలుగు సినిమా ప్రారంభమవుతుంది.

చాలా మంచి సినిమా! థియేటర్‌లో తను చూడని సినిమా!

అయితేనేం ఇంటికెళ్తే మళ్ళీ ఆ పాడు మొహం చూడాలిగా!

ఇంటికేసి నడుస్తున్న కాళ్ళు రెండూ ఒక్కసారి రూటు మార్చేశాయి.

మెల్లిగా మెయిన్‌రోడ్డుకేసి నడిచి, ఓ రోడ్డు పక్కనే ఉన్న ఇరానీ హోటల్లో కూర్చొన్నాను.

ఎదురుగుండా కనిపిస్తున్న థియేటరులో జనం చాలా పల్చగా కనిపిస్తున్నారు.

జనమంతా టీవీలోని తెలుగు సినిమాకి అతుక్కుపోయి ఉండాలి.

ముందుగా అనుకొన్న ప్రకారం గోపాలం, తనూ ఫస్ట్‌షోకి ఈ సినిమాకి రావల్సి ఉంది.

ఉండటానికి తనది పోర్టబుల్ టీవీయే!

గోపాలం ఇంట్లో కలర్ టీవి వున్నా, వాడెందుకనో టీవీలో వచ్చే సినిమాలు చూడటానికి ఇష్టపడే వాడు కాదు. సినిమా చూడాలంటే థియేటర్‌కెళ్ళి చూడవల్సిందే. ఆదివారం వస్తే సినిమాకో, షికారుకో వెళ్ళటానికే ఇష్టం చూపించే వాడు. వాడి పద్ధతులకి తనూ అలవాటు పడిపోయాడు. నిజం చెప్పాలంటే వాడితో తిరగటం తనకెంతో ఇష్టంగా కూడా ఉండేది.

ఇది వాసవికి ఇష్టం లేదు.

హాల్లోకి వెళ్ళేముందు ఇద్దరూ ఇదే ఇరానీ హోటల్లో తమ చిన్ననాటి ముచ్చట్లు చెప్పుకొంటూనో, ఇక్కడే హైద్రాబాద్‌లో సెటిల్ అయిపోయిన పాత ఫ్రెండ్సుని గుర్తు చేసుకొంటూనో, 'వన్ బై టూ చాయ్' తాగుతూనో కూర్చొనే వాళ్ళు.

అందులోని ఆనందం అనిర్వచనీయం. జీవితంలో ప్రతి మనిషీ ఆ ఆనందాన్ని ఎప్పుడో ఒకప్పుడు అనుభవించే ఉంటాడు.

ఇప్పుడు వంటరిగా చాయ్ కూడా తాగబుద్ధి కాక స్తబ్దంగా కూర్చొండి పోయాడు.

టీవీలో సినిమా ఇంకో పది నిమిషాల్లో పూర్తవుతుందనగా ఇంటికి చేరుకొన్నాడు.

సినిమాలో లీనమైపోయిన పిల్లలిద్దరూ తన రాకను గమనించనట్టే ఊరుకొన్నారు. వాసవి మాత్రం చూడగానే విప్పారిన మొహంతో ఏదో చెప్పబోయినదల్లా తన మొహాన్ని చూసి ఆగిపోయింది.

అంటే, తన మనఃపరిస్థితి ఏమిటో మొహం

●●●

**ఆమె పట్ల నాలో ఏర్పడిన కోపం, విముఖత మనసులో అలాగే ఉండి పోయాయి.**

●●●

**ఆ చేతి స్పర్శలోని స్నేహమాధుర్యానికి కరిగిపోతూ...**

క్రో తెల్సిపోతుందన్న మాట.

మౌనంగా బట్టలు మార్చుకోవటం జరిగింది.

ఆ రాత్రి పడుకోబోయేముందు వరకు కూడా అలాగే మూతి బిగించుకొనే కూర్చొన్నాడు.

మొదటినుండి కూడా తనకు ఎవరిమీదన్న కోపం వచ్చినప్పుడు మింగలేక కక్కలేక ఇలా దిగమింగుకూర్చోవటం అలవాటు.

ఒక్కొక్కసారి అదే భార్యకు లోకువైపోయిందేమోనని అనిపిస్తుంది.

ఇంకా పడుకోటానికి పక్కమీదకి చేరేముందు నోరు విప్పక తప్పలేదు.

విప్పకపోతే తెల్లవారు జాగారం చెయ్యాల్సి వచ్చేటట్టుంది.

ఆమె మీద కోపంతో లోపల 'కుత కుత' లాడిపోతోంది.

"గోపాలాన్ని మనింటికి ఎందుకు రావద్దన్నావ్?" తనెంత కోపంగా అడిగాడో వాసవి అంత శాంతంగా జవాబు చెప్పింది.

"అవును. ఎప్పుడూ కాదు. ఆదివారాలు మాత్రం రావద్దన్నాను."

"అదే, ఆదివారాలు మాత్రం ఎందుకు రావద్దన్నావ్?" మీదపడి కొట్టేయ్యాలన్నంత కోపంగా అరిచాను.

వాసవి ఒక్కసారి బెదురుగా వెనక్కి జరిగింది.

బహుశా అంత కోపాన్ని ఎప్పుడూ చూసి ఉండదు.

"మీ ఫ్రెండిక్కడికి ట్రాన్స్‌ఫరయి రాకముందు ఆదివారం సాయంత్రాలు మనిల్లు ఎలా ఉండేదో ఒక్కసారి గుర్తు చేసుకోండి" అదే శాంతస్వరంతో అంది.

"ఎలా ఉండేది-?" గొంతు పెంచి మరింత కోపంగా అరిచాను.

"పిల్లలు, మీరు, నేను కల్సి సందడిగా టీవీలో వచ్చే తెలుగు సినిమాని చూస్తూ కూర్చొనే వాళ్ళం."

"ఇది ప్రతీ ఇంట్లో జరుగుతున్నదే మనింటికొక ప్రత్యేకత లేదు" చిర్రెత్తుకొచ్చింది.

"నిజమే, సినిమా బాగుంటే దాంట్లో లీనమైపోవటమో బాగోకపోతే ఆ సినిమా మీద కామెంట్సు విసురుకొంటునో, జోక్స్ చెప్పుకొంటునో చూసే వాళ్ళం. అలాంటిది పక్కన మీరు లేకపోవడంతో ఎంజాయ్ చెయ్యలేకపోతున్నాను. ఏదో వెల్తి..."

"గోపాలాన్ని రావద్దనటానికి కారణం ఇంత చిన్న విషయమా?" అంత కోపంలోనూ ఆశ్చర్యంగా అడిగాను.

"మీకిది చిన్న విషయంగానే కనిపించవచ్చు. సినిమా చూస్తున్న మధ్యలో ఏ పల్లీలో పకోడీలో మీకు వేయించి పెట్టడంతోనూ, రెండుసార్లు మీకు 'టీ' అందియ్యటంలోనూ ఆనందాన్ని వెతుక్కొనే సగటు భార్యను నేను. ఈ పనులకి అలవాటుపడ్డ నాకు వారానికొకసారి వచ్చే ఆదివారాలు ఎంతో నిస్సారంగా గడిచిపోతున్నట్టుగా అనిపించి ఆ మాట చెప్పాను" స్థిరంగా పల్కింది ఆమె గొంతు.



## కథ

# హిందీలో 'సూరిగాడు'



తెలుగులో సూపర్ హిట్టయిన సూరిగాడు చిత్రాన్ని హిందీలో నిర్మించడానికి సన్నాహాలు వేస్తున్నారు స్టార్ నిర్మాత రామానాయుడుగారు. దానికి సంబంధించిన పాటను ఇటీవల మెహబూబ్ రికార్డింగ్ థియేటర్‌లో రికార్డు వేశారు. దాసరి పాత్రను జితేంద్ర పోషిస్తున్నారు. ఇంకా మౌసమీ ఛటర్జీ, వర్మా మొదలగు వారు నటిస్తున్నారు.

వాసవి సమాధానం నన్ను సంతృప్తి పర్చలేదు. మనకేదో వెల్తిగా ఉంటుందని ఓ మంచి మిత్రున్ని బాధ పెట్టడంలో అర్థం లేదనిపించింది.

ఆమెపట్ల నాలో ఏర్పడిన కోపం, విముఖత మనసులో అలాగే ఉండిపోయాయి.

ఆ రోజు సాయంత్రం ఆఫీసునుండి తిరిగొస్తుంటే దారిలో ఎవరో పిల్చినట్టు అనిపించి వెనక్కి తిరిగి చూశాను.

పిలిచింది గోపాలం!

తనని అందుకోటానికి చాలా దూరంనుండి పరుగులాంటి నడకతో వచ్చినట్లున్నాడు, ఆయాసంతో రొప్పుతూ కనిపించాడు.

"ఏరా గోవిందు! అసలు కనిపించటమే మానేశావ్?" నిష్ఠూరంగా అన్నాడు దగ్గరగా వస్తూ.

నిజమే! అప్పటికిద్దరం కట్టుకొని వారం రోజులయిపోయింది. వాడీ ఊరు వచ్చాక ఇన్ని రోజులు ఎప్పుడూ కలవకుండా లేము.

"ఏరా! మాట్లాడవే?" అన్నాడు భుజంమీద చెయ్యివేస్తూ.

ఆ చేతి స్పర్శలోని స్నేహమాధుర్యానికి కరిగిపోతూ మాటలకోసం తడుముకో సాగాను.

మొదటినుండి కూడా వాడికలా భుజంమీద చెయ్యివేసి నడవటం అలవాటు.

"ఈ మధ్యన ఇంటికి బంధువులు వచ్చార్రా. దాంతో కలవటానికి వీలువడలేదు" వాడితో పాటు నడుస్తూ, అప్పటికి నా నోటికొచ్చింది అనేశాను.

"ఇప్పుడు నీవు కలవకపోతే నేనే ఈ సాయంత్రం మీ ఇంటికొద్దామనుకొంటున్నానురా" దగ్గరగా జరుగుతూ అన్నాడు.

"నిజంగానే అంటున్నావురా!" నమ్మలేనట్లుగా నా గొంతు బాధగా పల్కింది.

"నిజంగానేరా! ప్రామిస్!" ఆర్తిగా నా భుజం పట్టి నొక్కుతూ అన్నాడు.

"అయినా వాసవి నన్ను ఆదివారాలు మాత్రమే రావద్దన్నది కాబట్టి. మిగతా రోజుల్లో ఆమెకు కూడా అభ్యంతరం ఉండదనే అనుకొంటున్నాను" అనటానికి వాడు చాలా మామూలుగా అన్నా వినటానికి తను కుంచించుకుపోయాడు.

"నీకేం పనిలేక పోతే కాస్త చాయ్‌తాగి పోదాం రారా" అన్నాడు రోడ్డుపక్కనే ఉన్న ఇరానీ హోటల్‌కేసి దారితీస్తూ.

"ఏరా గోవిందు! నన్ను దూరంగా ఉంచాలని చూస్తున్నావురా?" చాయ్ తాగుతూ అన్నాడు గోపాలం.

"ఛ! అవేం మాటలా!" వాడి మాటలకు స్పందిస్తూ అన్నాను. ఎంతమంచి మిత్రుడికైనా వాసవి మాటలు అపార్థాన్ని కలుగజేస్తాయి మరి.

"కాకపోతే, నీకు డబ్బు అవసరం అయితే ఆఫీసులో వాళ్ళని, వీళ్ళని అడిగావు గాని, నన్నడగాలనిపించలేదురా?" నా మొహంలోకి సూటిగా చూస్తూ అన్నాడు.

ఓహ్! ఇదా సంగతి! నా మనసు ఒక్కసారి తేలికయినట్లయింది.

వాడిని అడుగకపోవటానికి కారణం, వాడు నాకు ప్రాణస్నేహితుడు కావటమే. నిక్కర్లు

ఈ సంగతి వాడితో అంటే ఆ తాగే కప్పు అలాగే నా మొహాన కొట్టి మరీ బయటికి పోతాడు.

వేసుకొనే నాటినుంచి వస్తున్న స్నేహం మాది. మా స్నేహం సెల ఏటిలా సాగాలంటే మా మధ్య డబ్బుప్రసక్తి ఉండకూడదనే నా ఉద్దేశం:

ఈ మధ్యన మరదలి పెళ్ళికి అందరూ ఊరు వెళ్ళి రావటానికని ఛార్జీలకీ, అక్కడ చదివింపులకీ చాలా డబ్బు ఖర్చయిపోయింది. వెంటనే మళ్ళీ పిల్లల స్కూళ్ళు తీయటంతో వాళ్ళ ఎడ్మిషన్ ఫీజులకీ, బుక్సుకీ, డబ్బు సర్దుబాటుకాక

ఆఫీసులో ఒకళ్ళిద్దర్ని అడగటం జరిగింది. దాదాపు అందరిపరిస్థితి అదేకావడంతో అప్పు దొరకడం కూడా తనకు కష్టమైంది.

"ఏమిట్రా ఆలోచిస్తున్నావ్? ఈ సంగతి నాకెలా తెల్సిందానా? మీ కొలీగ్ చెప్పాడు. అతను చెప్పకపోతే నీ తిప్పలు నీవే పడేవాడివి కాని నన్ను మాత్రం అడిగేవాడివి కాదు కదూ?" కోపం మేళవించిన కంఠంతో మార్దవంగా అడిగాడు.

"లేదులేరా, ఆఫీసులో సర్దుబాటు కాకపోతే నిన్నే అడుగుదామనుకొన్నాను." అబద్ధం ఆడేశాను.

"అయితే ఆఫీసులో సర్దుబాటు కాలేదుగా, ఈ వెయ్యి అడుగుదామనుకొన్నాను" అబద్ధం ఆడేశాను.

"అయితే ఆఫీసులో సర్దుబాటు కాలేదుగా ఈ వెయ్యి రూపాయలు ఉంచు" టక్కున తన జేబులో నుండి డబ్బుతీసి నా జేబులో పెడుతూ అని, మళ్ళీ వెంటనే తనే అన్నాడు "అసలు నేనే ఈ సాయంత్రం మీ ఇంటికొచ్చి ఇద్దామనుకొన్నాను. రాకుండా శ్రమ తగ్గించావ్."

ఆ క్షణంలో వాడిమొహంలో చిన్నప్పుడు నాకు కూడా డబ్బులు పెట్టి మ్యాట్నీకి తీసికెళ్ళిన గోపిగాడు మొహమే కన్పించింది.

ఎందుకో తెలియకుండానే నా కళ్ళు రెండూ తడి ఆరాయి. ఒక్కసారి గొంతెత్తి నిజంగానే 'సృష్టిలో తీయ్యనది స్నేహమేనోయి' అని గట్టిగా అరవాలనిపించింది.

"ఇంకా ఆఫీసులో అడుగవల్సిన వాళ్ళు ఒకళ్ళిద్దరు ఉన్నారు. వాళ్ళు కూడా లేదంటే అప్పుడు నీ దగర తీసుకొంటాలేరా గోపీ!"

● ● ●

**జీవితంలో మొదటిసారి చూస్తున్నాడు ఆమెలో అంత కోపాన్ని.**

● ● ●

అన్నాను డబ్బుతీసి వాడి జేబులో పెట్టెయ్యబోతూ.

వాడది తీసుకోకుండా "నీవు ఈ డబ్బు తీసుకోకపోతే ఈ క్షణంలో మన స్నేహానికి నీళ్ళు వదిలేసినట్టే లెఖ్ఖ" చలించే గొంతుతో తీవ్రంగా అన్నాడు.

అప్పటికే హోటల్లో కూర్చొన్న ఒకళ్ళిద్దరూ మావైపు చూస్తున్నారు.

కటువుగా ఉన్న వాడి మొహం చూసి ఇంకా మారుమాట్లాడలేకపోయాను.

ఆ రాత్రి భోజనాలయ్యాక ఆ డబ్బు వానవి చేతికిస్తూ "రేపు వెళ్ళి స్కూల్లో బుక్స్‌కీ, ఫీజులకీ కట్టేయ్" అన్నాను.

"అలాగే" అంటూ మౌనంగా డబ్బు అందుకొంది.

"ఎవరిచ్చారో అడగవే?" రెండు రోజులుగా తను డబ్బుకోసం ప్రయత్నిస్తున్నట్టుగా ఆమెకు తెలుసు.

చెప్పమన్నట్టుగా చూసింది.

"నువ్వు మనింటికి రావద్దన్న మా గోపాలం ఇచ్చాడు" కోపంగా వత్తి పలుకుతూ అన్నాను.

ఆ రోజునుండి వానవితో అంటీ అంటనట్టుగానే ఉంటున్నాడు. ఎంతో అవసరం వస్తే కాని ఆమెతో మాట్లాడటం లేదు. తన ప్రవర్తనకి ఆమె లోలోపలే కుమిలిపోతున్నట్టుగా కూడా తెలుసు. అయినా క్షమించలేకపోతున్నాడు.

"మనింటికి రావద్దన్న మనిషిదగ్గర డబ్బు తీసుకోవటం నీకేమీ సిగ్గుగా అనిపించినట్టు లేదు" కాస్త ఎత్తి పొడుపుగానే అన్నాడు.

మౌనంగా విని ఊరుకొంది.

అది నన్ను మరింత రెచ్చగొట్టినట్లయింది.

"ఏం మాట్లాడవే?" గద్దించినట్టు అరిచాను.

ఎందుకో ఒక్కసారిగా వానవిలో ఉక్రోషం పొంగుకొచ్చింది.

"అసలు గోపాలంగార్ని రావద్దనటానికి కారణం ఎవరి గురించో తెలుసా మీకు?" నీళ్ళు నిండిన కళ్ళతో హఠాత్తుగా ప్రశ్నించింది వానవి.

నిరుత్తరంగా చూడసాగాను.

జీవితంలో మొదటిసారి చూస్తున్నాడు. ఆమెలో అంత కోపాన్ని.

"మీ గురించే!"

"నా గురించా!" ఉలిక్కిపడ్డాను.

"అవును మీ గురించే. మీ ఫ్రెండిక్కడికి ట్రాన్స్‌ఫరయి రాకముందు మీరాఫీసుకెలా వెళ్ళేవాళ్ళు?"

"ఎలా వెళ్ళేవాడ్ని. బస్సులో వెళ్ళే వాడ్ని."

"ఇప్పుడెలా వెళ్తున్నారు?" రుద్ధమై పోయింది ఆమె కంఠం.

"సైకిల్‌మీద వెళ్తున్నాను."

"అదే, ఎందుకెళ్తున్నారు? బస్సుకి పెట్టే ఆ అరవై రూపాయలు ఇప్పుడు మీకు జీతంలో మిగలకేగా"

ఇదేదో పెద్ద మిష్టరీలాగుందే అనుకొంటూ "అవును" అన్నాను.

"మీ ఫ్రెండుతో మీరు ఆదివారాలు సినిమాలు, షికార్లు తిరగబట్టే కదా మీకా అరవై రూపాయలు మిగలకుండా పోయాయ్."

మెల్లిగా విషయమేమిటో నాకర్థమయి పోసాగింది.

బయటకి చెప్పుకోలేని చాలామందిలాగేనే నాది బడ్జెట్ జీవితం. చేసేది చిన్నపాటి ప్రయివేటు ఉద్యోగం. దాంతో వచ్చే జీతంలో నెలకి పాలకింత, పిల్లల స్కూలు ఫీజులకింత, బస్సు ఛార్జీలకింతని పక్కన పెట్టుకొని సర్దుకు బతికే జీవితం తమది.

పాపం నిజం చెప్పాలంటే మొదట్లో సినిమాలకీ, షికార్లకీ గోపాలమే ఖర్చు పెట్టేవాడు. తన జేబునుండి పైసా ఖర్చు పెట్టనిచ్చేవాడు కాడు. రానురాను తనకే సిగ్గుగా అనిపించి తను కూడా కొంత ఖర్చు చెయ్యడం ప్రారంభించాడు. అది నెలకి యాభై అరవై రూపాయలుగా తేలింది. దీన్ని పూడ్చాలంటే

## బయటకి చెప్పుకోలేని చాలా మంది లాగానే నాది బడ్జెట్ జీవితం.

తొక్కలేక మూలపాడేసిన సైకిల్‌ని బయటికి తీయక తప్పలేదు.

"మీరు చెప్పకపోయినా రోజూ సైకిల్ తొక్కుకొని ఈ సిటీలో అంతదూరం ఆఫీసు కెళ్ళి రావడం మీకెంత కష్టంగా ఉందో నాకు తెలుసు. అసలీ నాలుగునెలల్లో మీ మొహంలో ఎంత మార్పు వచ్చిందో తెల్సా మీకు?" వెక్కిళ్ళ మధ్య అంది వానవి.

నిశ్చేష్టుడిలా వింటున్నాను.

"తెలిగ్గా కొట్టి పారేస్తారని అసలీసంగతి ఎప్పటికీ మీకు చెప్పకూడదనే అనుకొన్నాను. కాని, రోజు రోజుకీ మీరు నాకు దూరంగా జరిగి పోతూ అంటీ అంటనట్టుంటే చెప్పక తప్పలేదు." ఇంకా నిభాయించుకోలేని వానవి రోదిస్తూ వంటింట్లోకి పరిగెత్తింది.

స్తబ్దుగా అయిపోయాను నేను!!

నోరు విప్పకుండా పదేళ్ళనుండి తనతో సర్దుకు కాపురం చేస్తున్న భార్యని సైతం సరిగ్గా అర్థం చేసుకోలేకపోయాడు.

కనీసం ప్రయత్నించలేదు కూడా.

ఆమె తోడే లేకుంటే ఈ డబ్బు ప్రపంచంలో ఎప్పుడో గాలికి కొట్టుకుపోయేవాడు.

"నన్ను క్షమించు వానవీ!"

నా కను కొలుకుల్లోంచి నీటి బిందువులు రాలి కిందపడ్డాయి. ■



## ఆశ నిరాశయ్యింది

'దామిని' చిత్రం అవుతున్నంతసేపు చిత్రం ద్వారా 'మీనాక్షిశేషాద్రి' జాతీయ అవార్డును గెలుచుకోటం ఖాయం అని ఎంతో ఆశగా చెప్పేవాడు 'రాజ్‌కుమార్ సంతోషి'. తీరా 'రుడాలి' చిత్రం ద్వారా 'డింపుల్ కపాడియా' అవార్డును అందుకొనే సరికి అతని హృదయం ముక్కలైందని చెప్పాలి.